వివిధ సర్టిఫికెట్ కోర్సులకు
దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 23: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) లిటరసీ హౌస్‌లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్, ట్యాలీ ప్రైమ్, డీటీపీ, సీ లాంగ్వేజ్, పైథాన్, టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, జూట్ బ్యాగ్ మేకింగ్, డ్రెస్ డిజైనింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ జ్యువెలరీ మేకింగ్, ఆర్టిఫిషియల్ ఫ్లవర్ మేకింగ్, బ్యూటీషియన్, బ్రైడల్ మేకప్, మెహందీ డిజైనింగ్, హెయిర్ స్టైలిస్ట్, స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులను అందించనున్నట్లు చెప్పారు. ఈ కోర్సులలో చేరేందుకు ఆసక్తి ఉన్న వారు వచ్చే నెల 1లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9951210441, 9701 098541 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

నేడు ఓయూలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 23: మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం వేడుకలు నిర్వహించనున్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు, నిరుద్యోగులకు పోటీ పరీక్షల పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నరేశ్ తెలిపారు.

దివ్యాంగుడి ఆత్మహత్య

మారేడ్‌పల్లి: ఓ దివ్యాంగుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. బొల్లారం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్- 2లోకి వస్తున్న జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఓ దివ్యాంగుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి సంబంధికులు సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

ఎల్వోసీ అందజేత

బేగంపేట్, జూలై 23: సనత్‌నగర్ జెక్ కాలనీకి చెందిన హేమలతకు వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయం (ఎల్‌వోసీ) పత్రాన్ని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అందజేశారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసం వద్ద తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా అందుకున్నారు. సనత్‌నగర్‌కు చెందిన హేమలత కొంతకాలంగా లుకేమియా వ్యాధితో బాధపడుతుంది. ఆర్థిక కారణాల వలన మెరుగైన వైద్యం కోసం స్థానిక కార్పొరేటర్ లక్ష్మి బాల్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్‌ను ఆశ్రయించింది. దీంతో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.25 లక్షల ఎల్వోసీని ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలు హేమలత భర్తకు ఎల్వోసీ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు వినతిపత్రం అందజేస్తున్న పరిశోధక విద్యార్థులు

'పెండింగ్‌లో ఉన్న మెస్ బకాయిలు రద్దు చేయండి'

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 23: యూనివర్సిటీలలో పెండింగ్‌లో ఉన్న మెస్ బకాయిలు రద్దు చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడు వలిగొండ నరసింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో విద్యార్థుల బృందం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే వేముల వీరేశంలను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం నరసింహ మాట్లాడుతూ వర్సిటీలలోని పరిశోధక విద్యార్థులకు నాన్ నెట్ ఫెలోషిప్‌లు మంజూరు చేయాలని కోరారు. ఈ డిమాండ్లను ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అందజేసే జాతీయ స్థాయి ఫెలోషిప్‌లను నిలిపివేయడంతో పరిశోధనల పట్ల ఆసక్తి ఉన్న వారిపై పెనుభారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పేద విద్యార్థులకు పరిశోధనలు అందకుండా అయిపోతోందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, పరిశోధక విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు బాలు, చంద్రశేఖర్, శ్రీను, మామిడాల రవి, పార్థ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరీ అలంకరణలో బల్కంపేట ఎల్లమ్మ

అషాఢమాసం మూడో మంగళవారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారు శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దాతలు సమర్పించుకున్న 30 క్వింటాళ్ల కూరగాయలతో దేవాలయ ప్రాంగణం, మండపాలు, అమ్మవారి మూలవిరాట్ పరిసరాలను అర్చకులు, ఆలయ సిబ్బంది చూడచక్కగా అలంకరించారు. మంగళవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు.
- అమీర్‌పేట్, జూలై 23

ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఈ నెల 28న జరిగే బోనాల ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా కోరుతూ సనత్‌నగర్ హనుమాన్ దేవాలయ ఈవో శ్రీనివాస్‌రాజు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మంగళవారం ఉదయం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పరాశరం రవీంద్రాచార్యులు ఎమ్మెల్యే తలసానికి ఆశీర్వచనాలు పలికి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి పాల్గొన్నారు.- అమీర్‌పేట్

రైల్వే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావు

మారేడ్‌పల్లి, జూలై 23: సికింద్రాబాద్ లోని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఏఐఆర్ఎఫ్, ఎస్సీఆర్ఎంయూ అనుబంధంగా ఉన్న 'ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్' సికింద్రాబాద్ డివిజన్ మొట్టమొదటి డివిజనల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే పెన్షనర్ల పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ సీహెచ్. శంకర్‌రావు హాజరై ప్రసంగించారు. రైల్వే పెన్షనర్ల సంక్షేమమే ధ్యేయంగా, వాళ్ల హక్కులను రక్షించడం కోసం పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ పని చేస్తుందని తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్‌కి అనుబంధంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఉన్నత సేవలు అందించనున్నట్లు మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ఉదయభాస్కర్‌రావు, పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ప్రతినిధి అరుణ్ కుమార్, సికింద్రాబాద్ డివిజన్ ఫెడరేషన్ అధ్యక్షులు పద్మనాభయ్య, డివిజనల్ సెక్రటరీ కొమరయ్యలతో పాటు సికింద్రాబాద్ డివిజన్ లోని రైల్వే పెన్షనర్స్ దాదాపు 250 మంది పాల్గొన్నారు.

అధికారులకు తలసాని అభినందనలు

బేగంపేట్, జూలై 23: ఆషాఢ బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో నెల రోజుల పాటు నిర్వహించే ఈ బోనాల ఉత్సవాలకు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుపుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. లష్కర్‌లో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన మహంకాళి అమ్మవారి బోనాల జాతరను వివిధ శాఖల అధికారులు ప్రశాంతంగా నిర్వహించడం పట్ల తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులకు అభినందనలు తెలిపారు. దేవాదాయశాఖ, జీహెచ్ ఎంసీ, జలమండలి, పోలీస్, ట్రాఫిక్ పోలీస్, విద్యుత్, హెల్త్ శాఖ అధికారులు, అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థలు, దక్కన్ మానవసేవా సమితి, ఆర్యసమాజ్ తదితర సంస్థల నిర్వాహకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన పేరు పేరున అభినందనలు తెలిపారు.



సుఖ సంతోషాలతో ఉండాలి

మారేడ్‌పల్లిలోని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దుర్గా ఎల్లమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ బోనాల ఉత్సవాలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్ ప్రకాశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్‌రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. - మారేడ్‌పల్లి

బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌కు అభినందనలు

తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు తేళ్ల శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి అభినందించారు. శ్రీకాంత్‌కు శాలువాకప్పి సన్మానించారు. అనంతరం శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి కార్పొరేషన్ తరపున కృషి చేయాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు మణికంఠ, శ్రీకాంత్ పాల్గొన్నారు. -ఉస్మానియా యూనివర్సిటీ

టీపీటీ నిధులు విడుదల చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డికి బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ లేఖ

బోర్డుకు రావాల్సిన టీపీటీ బకాయిలు చెల్లించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖను చూపిస్తున్న బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ

మారేడ్‌పల్లి, జూలై 23 : కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 40 కోట్లకు పైగా టీపీటీ (ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ టాక్స్) చార్జీలు వెంటనే విడుదల చేయాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యు డు జే. రామకృష్ణ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన టీపీటీ నిధులు విడుదల చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మంగళవారం ఫైనాన్స్ సెక్రటరీతో పాటు, సీఎం రేవంత్‌రెడ్డికి టీపీటీ బకాయిల విషయం లో లేఖ రాశారు. తాను కోర్టులను ఆశ్రయించడం వల్లనే కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి టీపీటీ బకాయిలు వస్తున్నాయని, గత కొద్ది నెలలుగా బకాయిల విడుదలో జాప్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా కంటోన్మెంట్ బోర్డుకు పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ చార్జీలు జమ అయ్యేలా చూడాలని లేఖలో పేర్కొన్నారు.

బోనాలకు ఇబ్బందులు లేకుండా..
సమన్వయంతో పనిచేయాలి

అధికారుల సమావేశంలో కార్పొరేటర్ హేమ

నామాలగుండులోని వార్డు కార్యాలయంలో బోనాల సమీక్షపై నిర్వహించిన సమావేశంలో వివిధ విభాగాల అధికారులతో చర్చిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, జూలై 23 : చిలకలగూడ కట్టమైసమ్మ,పోచమ్మ ఆలయంతో పాటు సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని అమ్మవారి ఆలయాల్లో వచ్చే ఆదివారం జరిగే బోనాల జాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వ అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలని కార్పొరేటర్ హేమ సూచించారు.బోనాల పండుగ సందర్భంగా సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో జరిగే బోనాల పండుగ ఏర్పాట్లపై కార్పొరేటర్ హేమ నామాలగుండులోని వార్డు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. .బోనాల జాతర సందర్భంగా అమ్మవారి కల్యాణ ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విద్యుత్ నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా బోనాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పలు ఆలయాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావు , ఏఎంసీ సంధ్య,మెడికల్ ఆఫీసర్ రజినీకాంత్, డీఈఈ సువర్ణ, వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంక, ఆన్విత్ ,ఏఈ కౌశిక్ ,ఎస్ఎఫ్ఐలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 23: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచెయ్యి చూపారని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు మండిపడ్డారు. మొత్తం దేశానికి రూ.48 లక్షల 21 వేల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించినప్పటికీ, దాంట్లో కొన్ని రాష్ట్రాలకే పెద్దపీట వేశారని ఆరోపించారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావనే లేకపోవడం బాధాకరమన్నారు. దీనిపై తక్షణమే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ స్పందించాలని డిమాండ్ చేశారు. నాటి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న దాదాపు 35 హామీలపై నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ అనేకమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేయడంతో పాటు లేఖలు కూడా రాశారని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదాను ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఏనాటికైనా తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడేది బీఆర్ఎస్ పార్టీయేనని ఉద్ఘాటించారు.

అందరి సహకారంతో వేడుకలు విజయవంతం

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ కోట నీలిమ

అమీర్‌పేట్, జూలై 23 : అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేయడంతో ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల వేడుకలు విజయవంతమయ్యాయని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్, ఆర్ అండ్ బీ, జలమండలి, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖలతో సహా అన్ని ప్రభుత్వ విభాగాలు ప్రణాళికతో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా కృషి చేశారు. మంగళవారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ కోట నీలిమ అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బోనాల వేడుకల నిర్వహణకు తగిన మొత్తంలో నిధులు విడుదల చేసి బోనాల వేడుకలు ఘనంగా జరిగేలా కృషి చేసిందన్నారు.

కృత్రిమ మేధకు అనుగుణంగా ఉండాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 23: ప్రస్తుత ప్రపంచం మొత్తం కృత్రిమ మేధపై ఆధారపడి సాగుతోందని, దీనికి తగ్గట్లుగా విద్యార్థులు సిద్ధపడాలని ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ సూచించారు. మూస పనులతో పాటు వివరణాత్మక పనులను సైతం చాట్‌జీపీటీ వంటి ఏఐ ఆధారిత టూల్స్ చేస్తున్న నేపథ్యంలో ఉన్నత స్థాయి పనులు చేసేందుకు విద్యార్థులు తమను తాము సిద్ధం చేసుకోవాలన్నారు. ఓయూ జర్నలిజం విభాగంలో 'ఫ్యూచర్ ఆఫ్ మీడియా అండ్ అడ్వర్టైజింగ్ ఇన్ ఎ డేటా డ్రైవెన్ వరల్డ్'పై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్యాట్రిక్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉద్యోగాలు పొందేందుకు భావోద్వేగ గుణాలు కీలకమవుతాయని చెప్పారు. విద్యార్థులు ఈ అంశానికి పదును పెట్టుకోవాలని సూచించారు. టెక్నాలజీ ఆధారిత డేటా అనలిటిక్స్ వ్యూహాత్మకంగా కీలకమైందన్నారు. కానీ మీడియా సంస్థలకు విస్తృత ప్రేక్షకులను సృష్టించడం కష్టతరం చేసిందని వివరించారు. డేటా ఆధారిత విప్లవం ప్రేక్షకుల ప్రవర్తన, కంటెంట్ డెలివరీతో సహా ప్రతీ అంశాన్ని మారుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం హెడ్ డాక్టర్ టి. సతీశ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోనాలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

ఆలయ ఈఓ సత్య చంద్రారెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈఓ సత్య చంద్రారెడ్డి,దేవాలయ కమిటీ అధ్యక్షుడు మురళి

బొల్లారం, జూలై 23: ఏడో వార్డు లాల్‌బజార్ శ్రీ మహంకాళి ఆలయంలో ఈ నెల 24,25 తేదీల్లో జరుగనున్న ఆషాఢమాస బోనాల జాతరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాలయం ఈఓ సత్య చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఏడో వార్డు పరిధిలోని లాల్ బజార్ మహంకాళి దేవాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈఓ మాట్లాడుతూ..ప్రతి ఏటా వైభవంగా జరుగుతున్న బోనాల జాతరకు ఈ ఏడాది కూడా భక్తులకు అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.నేడు బోనాల జాతర, 25న రంగం భవిష్యవాణి ఉంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారన్నా రు. ఈ సమావేశంలో దేవాలయం కమిటీ అధ్యక్షుడు మురళి ముదిరాజ్,కమిటీ సభ్యు లు భక్త వత్సల్య,నిరంజన్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఏటా ఆనవాయితీగా..

ఆషాఢ మాసం బోనాలు సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం నుంచి పట్టు చీర,సారె,బొట్టు లాల్‌బజార్ మహంకాళి ఆలయానికి తీసుకురావడం విశేషం.అనంతరం నిమ్మలూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘటం ఎదుర్కోలు ఊరేగింపుగా తీసుకొచ్చారు.

అమ్మవారికి సారె,పట్టుబీరను తీసుకొస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు

రేపు సికింద్రాబాద్
పబ్లిక్ స్కూల్‌లో...

మారేడ్‌పల్లి, జూలై 23: ది సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 12 వ రుక్మిణీ బాయి స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 25,26 తేదీల్లో అంతర్ పాఠశాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె. సుజాత మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. స్వర్గీయ పాఠశాల కరస్పాండెంట్ పి. మధుసూదన్‌రావు సమర్థ నాయకత్వంలో తమ తల్లి రుక్మిణీబాయి జ్ఞాపకార్థం (టేబుల్ టెన్నిస్, చెస్, కారమ్స్, వాలీబాల్, కరాటే) ఈ పోటీలను 2011 నుంచి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో జంట నగరాలలోని సుమారు 80 నుంచి 90 పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. ఈ నెల 25 న మహవీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల సెక్రటరీ ధనుంజయ రెడ్డి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జాతీయ పారా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ హితేష్ డోల్ వానీ, తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, కోచ్ లక్ష్మీకాంత్, పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జ్యోతి మధుసూదనరావు, డైరెక్టర్ శిల్పరవి, స్వాతి, పూజ, ఆగస్టిన్ తదితరులు హాజరుకానున్నట్లు చెప్పా రు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి లక్షా యాభై వేలు, ట్రోఫీ పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఈ పోటీల్లో పాల్గొనాలని సూ చించారు. మరిన్ని వివరాలకు 9849384836, 9347579 126, 9247690980 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

స్టార్ హాస్పిటల్స్ బంజారాహిల్స్ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి కార్యాలయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.దాదాపు 100 మందికి పైగా వయోధికులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మండలి అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డి.పార్థసారథి, మండలి ప్రతినిధులు ఎం.మాణిక్‌రావు, కె.సహదేవ్‌గౌడ్, పి.లింగమయ్య, అరవింద్ గౌడ్, పండరయ్య, ఇ.శంకర్, వైకెడి ప్రసాద్, రాజేంద్ర, ఎ.బిచ్చప్ప, డి.అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. -అమీర్‌పేట్

బహిరంగ ప్రకటన

తేది: 23-07-2024

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా సమాచారమివ్వునది ఏమనగా, నా క్లయింట్లు దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన ఆస్తి కొనుగోలుకు సంబంధించి సదరు ఆస్తి యజమానులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆస్తి వివరాలు మరియు యజమానుల పేర్లు షెడ్యూల్ నందు వివరించబడినవి. నా క్లయింట్లు పాక్షిక అమ్మక ప్రతిఫలం కూడా చెల్లించారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తి షెడ్యూలు నందు వివరించబడిన ఆస్తి నందు ఏదైనా హక్కు, వాటా, టైటిల్, క్లెయిమ్, స్వాధీనత లేదా ఏ రకమైన ఆసక్తిని కలిగి ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **ఏడు (7) రోజులలోగా** సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. **ఏడు (7) రోజులలోగా** ఏ విధమైన క్లెయిమ్స్ రానిపక్షంలో ఏ వ్యక్తికి సదరు షెడ్యూలు ఆస్తినందు ఏ విధమైన హక్కు లేదా క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు నా క్లయింట్లు మొత్తం అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించుట ద్వారా అవసరమైన డాక్యుమెంట్లు అనగా సేల్ డీడ్స్/AGPA మొ|| రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధమైన క్లెయిమ్స్ అంగీకరించబడవు.

షెడ్యూల్

ఆస్తి వివరణ	యజమానుల పేరు
ఓల్డ్ అలెగ్జాండర్ రోడ్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం వద్దగల, PTIN నెం.లు 1180114219, 1180114220 & 1180114221 గల, ప్యాసేజ్‌తోసహా షెడ్యూల్ ఆస్తికి ఆనుకొని ఉన్న అన్ని కామన్ ఏరియాలకు టెర్రస్ హక్కులత